MRR 69 TV

అవినీతిపై అక్షర సమరం

# మన అంకుశం

సంచలన సాయంకాలం దినపత్రిక




ఎడిటర్ : మచ్చా రామలింగారెడ్డి | సంపుటి : 5 | సంచిక : 290 | మంగళవారం 12 ఆగస్టు 2025 | పేజీలు : 4 | వెల : 3/-

## ఏపీలో సెమీ కండక్టర్ల తయారీ
# ప్రాజెక్టు ఏర్పాటు



- కేంద్ర క్యాబినెట్ కీలక నిర్ణయం
- ఏపీ సహా ఒడిశా, పంజాబ్‌లో సెమీ కండక్టర్ యూనిట్లను ఏర్పాటు చేసేందుకు ఆమోదం
- మొత్తంగా రూ.4,594 కోట్ల వ్యయంతో వీటిని ఏర్పాటు
- పట్టణ రవాణాను మరింత బలోపేతం చేసేలా లఖ్‌నవూ మెట్రో ఫేజ్ 1బి నిర్మాణానికి ఆమోదం
- 2034 నాటికి నైపుణ్యం కలిగిన వారికి మరింతగా ఉపాధి అవకాశాలు సృష్టించడంలో ఇవి కీలకం

**అంకుశం ప్రత్యేక ప్రతినిధి  దిల్లీ**

దేశంలో నాలుగు కొత్త సెమీ కండక్టర్ ప్రాజెక్టులు ఏర్పాటు చేయాలని కేంద్ర క్యాబినెట్ నిర్ణయించింది. ఏపీ సహా ఒడిశా, పంజాబ్‌లో సెమీ కండక్టర్ యూనిట్లను ఏర్పాటు చేసేందుకు ఆమోదం తెలిపింది. మొత్తంగా రూ.4,594 కోట్ల వ్యయంతో వీటిని ఏర్పాటు చేయనున్నట్లు కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్ మీడియాకు వెల్లడించారు. అలాగే, పట్టణ రవాణాను మరింత బలోపేతం చేసేలా లఖ్‌నవూ మెట్రో ఫేజ్ 1బి నిర్మాణానికి ఆమోదం తెలిపింది. దీన్ని రూ.5, 801 కోట్లతో చేపట్టనున్నట్లు పేర్కొంది. అరుణాచల్ ప్రదేశ్‌లో 700 మెగా వాట్ల జలవిద్యుత్ ప్రాజెక్టుకు క్యాబినెట్ ఆమోదం తెలిపింది. ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన కేంద్ర క్యాబినెట్ సమావేశంలో ఈ కీలక నిర్ణయాలు తీసుకున్నారు. దేశంలో - మిగతా3లో

## ఎక్కడా ఇబ్బందులు
# లేకుండా చూడాలి

- ఉచిత ప్రయాణం.. మహిళలకు మర్యాద ఇవ్వాలి సుమా!
- ఆటో డ్రైవర్లకు సాయంపైనా సమగ్ర అధ్యయనం చేయాలి
- అధికారుల సమీక్షలో సీఎం చంద్రబాబు



**అంకుశం ప్రత్యేక ప్రతినిధి  అమరావతి**

రాష్ట్రంలోని మహిళలు అందరికీ రాష్ట్ర ప్రభుత్వం ఆగస్ట్ 15 నుంచి ప్రతిష్టాత్మకంగా ప్రారంభిస్తున్న ఏపీఎస్ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం పథకం 'స్త్రీశక్తి' సన్నద్ధతపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మంగళవారం సచివాలయంలో అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఉచిత బస్సు ప్రయాణ పథకం అమలులో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సమీక్షలో సీఎం అధికారులను ఆదేశించారు. అధిక రద్దీకి అవకాశం ఉండటంతో ట్రాఫిక్ నిర్వహణ సమర్థంగా చేయాలని, అందుకు తగ్గట్టు సామర్థ్యం పెంచుకోవాలని, భద్రత కూడా ముఖ్యమని - మిగతా3లో

# నామినేట్ పదవుల జాతర



- 31 నామినేటెడ్ పోస్టుల భర్తీ
- తీవ్ర కసరత్తు అనంతరం జాబితా విడుదల
- బీజేపీ, జనసేన పార్టీలకూ అవకాశం

**అంకుశం ప్రత్యేక ప్రతినిధి  అమరావతి**

రాష్ట్రంలో మరికొన్ని నామినేటెడ్ పోస్టులను మంగళవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం భర్తీ చేసింది. తాజాగా 31 పదవుల భర్తీకి సంబంధించిన జాబితా విడుదలైంది. తాజాగా భర్తీ చేసిన నామినేటెడ్ పోస్టుల వివరాలిలా.. రాష్ట్ర షెడ్యూల్డ్ కాస్ట్స్ కోఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ – ఆకేపోగు ప్రభాకర్ (కొడుమూరు–ఎస్సీ) (తెదేపా), సామాజిక సంక్షేమ బోర్డు– బాల కోటయ్య (నందిగామ–ఎస్సీ)– (బహుజన జేఏసీ), కమ్మ కార్పొరేషన్– బ్రహ్మం చౌదరి, గురజాల (తెదేపా), బ్రాహ్మణ సంక్షేమ కార్పొరేషన్– బుచ్చి రాంప్రసాద్, గుంటూరు వెస్ట్ (తెదేపా), ముదలియార్ సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషన్ – సి.ఎస్. త్యాగరాజన్– చిత్తూరు (తెదేపా), బొందిలి - మిగతా3లో

## ఏపీ సచివాలయంలో
# ప్లాస్టిక్ నిషేధం



- ఆగష్టు 15 నుండి అమలుకు చర్యలు
- విచ్చలవిడి ప్లాస్టిక్ వినియోగం వల్ల పర్యావరణానికి మరీ ముఖ్యంగా మానవాళికి కలుగుతున్న నష్టం వర్ణణాతీతం
- ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాల్సిన ఆవశ్యకతపై ప్రజల్లో చైతన్యం తీసుకు వచ్చేందుకు ప్రభుత్వం ఇప్పటికే పలు చర్యలు

## చంద్రబాబు ప్రజాస్వామ్యాన్ని
# ఖూనీ చేశాడు



- "పోలీసుల సహాయంతో మా పోలింగ్ ఏజెంట్లను బయటికి నెట్టేశారు
- ఇతర నియోజకవర్గాల నుంచి వందలాది మంది టీడీపీ గూండాలు వచ్చారు
- వైఎస్సార్‌సీపీ నేత బలరాంరెడ్డి పోలింగ్ ఏజెంట్‌గా ఉన్నప్పటికీ ఆయన్ని వెళ్లనివ్వలేదు
- వైఎస్సార్‌సీపీకి ఓటు వేసే వారిని గుర్తించి బయటికి పంపించేస్తున్నారు
- మాజీ మంత్రి, వైఎస్సార్‌సీపీ నేత అంబటి




## అమరావతిని గెలిపించిన
# అయ్యప్ప అద్భుత బ్యాటింగ్



- ఉత్కంఠభరిత పోరులో భీమవరం బుల్స్ పై అమరావతిరాయల్స్ విజయం
- హ్యాట్రిక్ విన్ అందుకున్న క్యాపిటల్ అమరావతి రాయల్స్
- భీమవరం బుల్స్ 20 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 191 పరుగులు చేసింది.
- 19.4 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 193 పరుగులు కొట్టిన అమరావతి రాయల్స్
- మ్యాచ్ ఆఫ్ ది ప్లేయర్ అవార్డ్ అందుకున్న ఎస్.వి. రాహుల్
- బహుమతులు అందజేసిన ఏ సి ఏ ఉపాధ్యక్షులు ప్రశాంత్ మాజీ రంజీ క్రికెటర్ ఆస్కార్ వినోద్ కుమార్ సౌరబ్ తివారి భీమవరం బుల్స్ కో ఓనర్ శివకాంత్




**అంకుశం స్పోర్ట్స్ ప్రతినిధి విశాఖపట్నం ఆగస్టు 12**

ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వైజాగ్ లోని అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం నందు జరుగుతున్న ఆంధ్ర ప్రీమియర్ లీగ్ సీజన్ -4 లో భాగంగా మంగళవారం మధ్యాహ్నం విశాఖపట్నంలోని ఏసిఏ - విడిసిఏ మైదానంలో జరిగిన 8వ మ్యాచ్ లో భీమవరం బుల్స్ జట్టుపై అమరావతి రాయల్స్ 3 వికెట్లు తేడాతో విజయం సాధించింది తొలుత బ్యాటింగ్ చేసిన భీమవరం బుల్స్ నిర్ణీత 20 ఓవర్లలో 4 వికెట్ ల నష్టానికి 191 పరుగులు చేసి పరుగులు చేయగా 192 పరుగులు విజయ లక్ష్యంతో బరిలో దిగిన అమరావతి రాయల్స్ మరో 2 బంతులు మిగిలి ఉండగానే 7 వికెట్ల నష్టపోయి193 పరుగులు చేసి విజయాన్ని కైవసం చేసుకుంది. అంతకు ముందు ఈ టోర్నమెంట్ లో వరుసగా 8వ సారి టాస్ గెలిచిన జట్టు ఫీల్డింగ్ ఎంచుకుంది. ఈ క్రమంలో టాస్ ఓడిపోయి తొలిత బ్యాటింగ్ చేసిన భీమవరం బుల్స్ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 191 పరుగులు చేసి ప్రత్యర్థి ముందు 192 పరుగుల విజయ లక్ష్యాన్ని ఉంచింది. భీమవరం బుల్స్ బ్యాటర్ లలో నిమ్మల హిమకర్ 44 బంతుల్లో 6 సిక్సులు 6 ఫోర్ తో 81 పరుగులు, జట్టు వికెట్ కీపర్ రేవంత్ రెడ్డి 50 బంతుల్లో 3 సిక్స్ లు 3 ఫోర్ ల తో 69 పరుగులు చేసి అతడికి అండగా నిలిచారు. వీరివురు కలిసి మొదటి వికెట్‌కు - మిగతా2లో



# అమరావతిని గెలిపించిన అయ్యప్ప అద్భుత బ్యాటింగ్

-మొదటిపేజీ తరువాయి

81 బంతులలో 131 పరుగుల భారీ భాగస్వామ్యాన్ని అందించారు. అమరావతి రాయల్స్ బౌలర్లలో బి.అయ్యప్ప, సంతోష్ కుమార్, బి.వినయ్ కుమార్, టి.అచ్యుత్ కుమార్ లు ఒక్కొక్క వికెట్ తీశారు.అనంతరం 192 పరుగులు విజయ లక్ష్యం తో బ్యాటింగ్ ప్రారంభించిన అమరావతి రాయల్స్ జట్టు బ్యాటర్లు హనుమ విహారి - ఎస్.వి రాహుల్ 36 బంతుల్లో 69 భాగస్వామ్యం తో శుభారంభాన్ని అందించగా చివరిలో 7వ వికెట్ కు ఏ వెంకట విజయ్, పెన్మత్స పాండురంగరాజు 23 బంతుల్లో 37 పరుగులు, 8వ వికెట్ కు ఆకుల వెంకట విజయ్, బండారు అయ్యప్పలు 19 బంతుల్లో 43 పరుగుల కీలక భాగస్వామ్యాలను నమోదు చేసి జట్టును విజయతీరాలకు చేర్చారు.

అమరావతి రాయల్స్ జట్టులో ఎస్.వెంకట రాహుల్ 25 బంతులలో 5 సిక్సులు 3 ఫోర్ లతో 52 పరుగులు సాధించగా హనుమ విహారి 24 బంతుల్లో 1 సిక్స్ 5 ఫోర్ లతో 37 పరుగులు, ఆకుల వెంకట విజయ్ 27 బంతులలో 1సిక్స్ 4 ఫోర్ లతో 36 పరుగులు, బండారు అయ్యప్ప 10 బంతులతో 3 సిక్స్ లు ఒక ఫోర్ తో 26 పరుగులు చేసి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించారు. భీమవరం బుల్స్ బౌలర్లు పి తేజస్వి 4 ఓవర్లలో 23 పరుగులు ఇచ్చి 4 వికెట్లు తీయగా, సత్యనారాయణ రాజు, తోట శరన్, హరిశంకర్ రెడ్డి ఒక్కొక్క వికెట్లు తీసుకున్నారు అమరావతి రాయల్స్ జట్టులో నిలకడగా రాణించి 52 పరుగులు సాధించిన శ్రీరామ్ వెంకట రాహుల్ కు ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డు లభించింది.

ఈ మ్యాచ్ లో బ్యాటింగ్ లో రాణించి ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డ్ అందుకున్న ఎస్.వి.రాహుల్ కి ఏసీఏ వైస్ ప్రెసిడెంట్ పి.వి.ఆర్.ప్రశాంత్ అవార్డ్ కింద పదివేల రూపాయల చెక్కు,



మెడల్ అందజేశారు. పవర్ ఫుల్ స్ట్రైకర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డ్ అందుకున్న బండారు అయ్యప్ప కి ఏపీఎల్ గవర్నింగ్ కౌన్సిల్ మెంబర్ అస్కార్ వినోద్ పదివేల రూపాయల చెక్కు అందజేశారు. బెస్ట్ ఎకానమీ అవార్డ్ అందుకున్న పి.తేజశ్వీకి మాజీ క్రికెటర్ సౌరభ్ తివారీ పదివేల రూపాయల చెక్కు అందజేశారు. అలాగే క్యాచ్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డ్ అందుకున్న పి తేజశ్వీకి భీమవరం బుల్స్ కో-ఓనర్ శివకాంత్ పదివేల రూపాయల చెక్కు అందజేశారు...

భీమవరం బుల్స్ బ్యాటింగ్ స్కోర్ వివరాలు : నిమ్మల హిమకర్ 81 (44 బంతులు, 6ఐ6 6ఐ4), కె.రేవంత్ రెడ్డి (వికెట్ కీపర్) 69 (50 బంతులు 3ఐ6 3ఐ4), ఎమ్.హెమంత్ రెడ్డి (కెప్టెన్) 6 (5 బంతులు 1ఐ4), సూర్యతేజ 14 (14 బంతులు) నాటౌట్, మువ్వల యువన్ 7 (3 బంతులు 1ఐ6), బి..మునీష్ వర్మ 4 (4 బంతులు) నాటౌట్ఎక్స్ ట్రాలు వైడ్ లు -7, లెగ్ బైస్ -3 మొత్తం 10పరుగులు 191/2 (20 ఓవర్లు)క్యాపిటల్ అమరావతి రాయల్స్ బౌలింగ్ లో జి మల్లిఖార్జున 4-52-0
బండారు అయ్యప్ప 4-33-1
బి.సంతోష్ కుమార్ 4-39-1
బి.ఎస్.వినయ్ కుమార్ 4-27-1

హనుమ విహారి (కెప్టెన్ ) 37 (24 బంతులు 1ఐ6, 5ఐ4), కె.కరణ్ షిండే 3 (5 బంతులు), ఎస్.వి. రాహుల్ 52 (25 బంతులు 5ఐ6, 3ఐ4), వై.సందీప్ 5 (5 బంతులు 1ఐ4), ఎస్.డి.ఎన్.వి ప్రసాద్ (వికెట్ కీపర్ ) 3 (6 బంతులు), ఎ.వి.వి.విజయ్ 36 (27 బంతులు 4ఐ4, 1ఐ6) నాటౌట్, పి.పాండురంగరాజు 20 (12 బంతులు 2ఐ6), బండారు అయ్యప్ప 26 (10 బంతులు 3ఐ6, 1ఐ4) నాటౌట్ఎక్స్ ట్రాలు లెగ్ బైస్ 3, వైడ్లు -3 మొత్తం 6పరుగులు - 193 /7 (19.4 ఓవర్లు)

భీమవరం బుల్స్ బౌలింగ్ వివరాలు రవి తేజ చెన్నుపాటి 2-19-0ఎమ్.హరి శంకర రెడ్డి 4-48-1టి.వి. సాయి శ్రవణ్ 4-34-1సత్య నారాయణ రాజు 4-35-1పి.తేజశ్వీ 4-23-4బి.మునీష్ వర్మ 1.4-31-0 ఆంధ్ర ప్రీమియర్ లీగ్ ఫోర్ అద్భుతంగా జరుగుతున్నదని వైజాగ్ క్రీడాభిమానులు క్రీడాకారులు పెద్ద ఎత్తున చేయడం ఇతరులు వచ్చి క్రికెటర్లకు ప్రోత్సాహాన్ని ఇస్తున్నారని ఈ పోటీలో ఈ నెల 23వ తారీకు వరకు వైజాగ్ స్టేడియంలో కొనసాగుతాయని ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు తెలిపారు రాష్ట్రవ్యాప్తంగా ప్రతిభ ఉన్న క్రికెటర్ ను గుర్తించేందుకు ఆంధ్ర ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ ఎంతగానో ఉపయోగపడుతుందని ఇది భవిష్యత్ తరాలకు స్ఫూర్తి నింపుతుందని సానా సతీష్ బాబు అన్నారు

# 30 ఏళ్ల తర్వాత పులివెందుల ఉపఎన్నిక

**విజయవాడ:** పులివెందుల, ఒంటిమిట్ట జడ్పీటీపీ ఉప ఎన్నికల్లో టీడీపీ అరాచకం రాజ్యమేలుతుందని మాజీ మంత్రి, వైఎస్సార్‌సీపీ నేత అంబటి రాంబాబు మండిపడ్డారు. వైఎస్సార్‌సీపీ ఏజెంట్లు, ఓటర్లు బూత్‌ల వద్దకు వెళ్లకుండా అడ్డుకున్నారు. టీడీపీ, పోలీసులు కలిసి వ్యూహాత్మకంగా పద్ధతి ప్రకారం కుట్ర చేశారని అంబటి ఆగ్రహం వ్యక్తం చేశారు. పులివెందుల, ఒంటిమిట్టలో టీడీపీ అరాచకాలపై ఎస్ఈసీకి వైఎస్సార్‌సీపీ నేతలు ఫిర్యాదు చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. “పోలీసుల సహాయంతో మా పోలింగ్ ఏజెంట్లను బయటికి నెట్టేశారు. ఇతర నియోజకవర్గాల నుంచి వందలాది మంది టీడీపీ గూండాలు వచ్చారు. వైఎస్సార్‌సీపీ నేత బలరాంరెడ్డి పోలింగ్ ఏజెంట్‌గా ఉన్నప్పటికీ ఆయన్ని వెళ్లనివ్వలేదు. వైఎస్సార్‌సీపీకి ఓటు వేసే వారిని గుర్తించి బయటికి పంపించేస్తున్నారు. ఎంపీ అవినాష్ రెడ్డిని అక్రమంగా అరెస్ట్ చేశారు. ఆయన ఇంటిని ధ్వంసం చేశారు. సాయంత్రం వరకూ అవినాష్ రెడ్డిని తిప్పాలనుకున్నారు. ప్రజలు తిరగబడటంతో ఎర్రగుంట్లలో వదిలిపెట్టారు ..ఎస్వీ సతీష్ రెడ్డిని ఇంటి నుంచి బయటికి రాకుండా అరెస్ట్ చేశారు. వైఎస్సార్‌సీపీ జడ్పీటీసీ అభ్యర్థిని కూడా బయటికి రానివ్వలేదు. టీడీపీ అభ్యర్థి మాత్రం అన్ని చోట్లా తిరగనిస్తున్నారు. నల్లకుంట్ల పాడులో పోలీసుల కాళ్లు పట్టుకుని మరీ ఓటర్లు వేడుకున్నారు. ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైన రోజే కుట్ర మొదలైంది. పులివెందుల, ఒంటిమిట్టలో కుట్రలతో గెలవాలని ముందే ప్లాన్ చేశారు. కుట్రలతో గెలిచి వైఎస్ జగన్ పనైపోయిందని ప్రచారం చేయాలని చూస్తున్నారు టీడీపీ ఓటర్లు మాత్రమే ఓటేసేలా ప్లాన్ చేసుకున్నారు. ఇది చాలా ప్రమాదకరం. నంద్యాలలో



కూడా చంద్రబాబు ఇలానే చేశారు. చంద్రబాబు చర్యలతో వందేళ్లు వెనక్కిపోయాం. చంద్రబాబు ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేశాడు. ఇంత దుర్మార్గంగా ఎన్నడూ ఎన్నికలు జరగలేదు. కనంపల్లిలో వైఎస్సార్‌సీపీ సర్పంచ్‌ను తుపాకీతో బెదిరించారు. జమ్మలమడుగు మార్కెట్ యార్డ్ ఛైర్మన్ టీడీపీ నేత నాగేశ్వరరెడ్డి పులివెందులలో ఓట్లు వేశారు. ఎన్నికల కమిషన్ తీరు చెవిటోడి ముందు శంఖం ఊదినట్లు ఉంది. ఎన్నికల కమిషన్, టీడీపీ, పోలీసులు ఒక్కటైపోతే ఎన్నికలు ఏం జరుగుతాయి? బ్యాలట్ ఓటింగ్‌లోనే ఇంత అరాచకం చేస్తే.. ఇక ఈవీఎంలు అయితే మరింత దారుణంగా వ్యవహ రించేవారు. పులివెందులలో గెలిచానని చెప్పుకోవడానికి చం ద్రబాబు ఇలా చేస్తున్నాడు. పులివెందుల వైఎస్సార్‌సీపీ జడ్పీ టిసి అభ్యర్థి గన్‌మెన్‌ను రాత్రికి రాత్రి మార్చేశారు. రాబోయే కాలంలో ప్రతిఫలం చంద్రబాబు అనుభవించక తప్పదు. చంద్రబాబు నీచమైన వ్యక్తి అని ఈ ఎన్నికల ద్వారా తేలిపోయింది.

**ఇంతకంటే దుర్మార్గం ఏముంది?: వెలంపల్లి శ్రీనివాస్**

పులివెందుల, ఒంటిమిట్ట ఎన్నికల్లో దారుణంగా వ్యవహరించారు. తమ ఓటు హక్కు వినియోగించుకోవడానికి ఓటర్లు పోలీసుల కాళ్లు పట్టుకునేలా చేశారు. ఇంతకంటే దుర్మార్గం ఏముంది?. చంద్రబాబుకి శునకానంద తప్ప ఏమీ ఒరగదు. ఎప్పుడు ఎన్నిక వచ్చినా కూటమి పార్టీలకు డిపాజిట్లు గల్లంతవ్వడం ఖాయం. ఏం సాధించావని ఎన్నికల్లో ఇలా వ్యవహరిస్తున్నారు.

**దొంగ ఓట్లు వేయడానికి టీడీపీ నేతలు క్యూ కట్టారు: మల్లాది విష్ణు**

ఎన్నికల కమిషన్ నియమనిబంధనల ప్రకారం నడుచుకోవడం లేదు. పులివెందుల, ఒంటిమిట్టలో రెవిన్యూ, పోలీసులను ఇష్టానుసారంగా వాడుకున్నారు. ఓటర్లను గ్రామ పొలిమేర్లలోనే అడ్డుకుంటున్నారు. రాష్ట్ర మంత్రులకు పులివెందుల, ఒంటిమిట్టలో ఏం పని?. దొంగ ఓట్లు వేయడానికి టీడీపీ నేతలు క్యూ కట్టారు. ఇది అసలు ఎన్నికే కాదు. ఈ ఎన్నికను రద్దు చేయాలని డిమాండ్ చేస్తున్నాం. ఓటమి భయంతో కుట్రపూరితంగా చంద్రబాబు వ్యవహరించారు. ఎలాగైనా పులివెందులలో గెలవాలని చంద్రబాబు తాపత్రయపడుతున్నారు. ఈ ఎన్నిక ప్రజాస్వామ్య బద్ధంగా జరగలేదు

# నామినేటెడ్ పదవుల జాతర

-మొదటిపేజీ తరువాయి

సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషన్- డి.విక్రమ్ సింగ్, కర్నూలు (తెదేపా), హిందూ ధర్మ పరిరక్షణ ట్రస్ట్- దాసరి శ్రీనివాసులు, తిరుపతి (భాజపా), వడ్డే అభివృద్ధి కార్పొరేషన్- గుంటసల వెంకట లక్ష్మి, దెందులూరు (జనసేన),
ఆరెకటిక / కటిక / ఆరే- సూర్యవంశీ సంక్షేమ, అభివృద్ధి సంఘం- హరికృష్ణారావు హనుమంతకరి, తాడిపత్రి (తెదేపా), విశ్వబ్రాహ్మణ సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషన్ - కమ్మరి పార్వతి- పాణ్యం(తెదేపా), కుంచిటి వక్కలిగ, వక్కలిగర, కుంచిటిగ సంక్షేమ- అభివృద్ధి సంఘం- లక్ష్మీనారాయణ, మడకశిర (ఎస్సీ) (తెదేపా). నగరాలు సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషన్ - మరుపిల్ల తిరుమలేశ్వరరావు, విజయవాడ వెస్ట్ (తెదేపా), పాల-ఏకరి, ఏకిల, వ్యాకుల, ఏకిరి, నాయనివారు, పాలెగారు, తోలగారి, కవలి సంక్షేమ, అభివృద్ధి సంఘం-నాగేశ్వర నాయుడు కందూరి, రాయచోటి (తెదేపా), నూర్‌బాషా/ దూదేకుల కార్పొరేషన్- నాగుల్ మీరా కాసునూరి, విజయవాడ వెస్ట్ (తెదేపా), కురాకుల, పొందర సంక్షేమ, అభివృద్ధి సంఘం-నరసింహులు దామోదర, నరసన్నపేట (తెదేపా), వికలాంగులు, వృద్ధ పౌరుల సహాయ కార్పొరేషన్- నారాయణ స్వామి, రాప్తాడు (తెదేపా), కనీస



వేతన సలహా బోర్డు- పెళ్లకూరు శ్రీనివాసులు రెడ్డి, కోవూరు (తెదేపా), మాంసం అభివృద్ధి కార్పొరేషన్- ప్రకాశ్ నాయుడు, -తెదేపా, తెలుగు, సంస్కృత అకాడమీ- ఆర్.డి.విల్సన్- నెల్లూరు సిటీ (భాజపా), సగర /ఉప్పర సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషన్- ఆర్.వెంకట రమణప్ప, పెనుకొండ (తెదేపా), నాగవంశం సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషన్- రామనారాయణ రావు ఎరుబోతు, విజయవాడ సెంట్రల్ (తెదేపా), కళింగ కోమటి/ కళింగ వైశ్య సంక్షేమ, అభివృద్ధి సంఘం- రమేష్ మొదలవలస, ఆమదాలవలస (తెదేపా), సైన్స్ అండ్ టెక్నాలజీ అకాడమీ-రవి మందలపు, రాజమహేంద్ర వరం సిటీ (తెదేపా), వెనుకబడిన తరగతుల సహకార ఆర్థిక కార్పొరేషన్- రెడ్డి అనంత కుమారి, కొత్తపేట (తెదేపా). బెస్త సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషన్- శ్రీధర్ బొమ్మన, సూళ్లూరుపేట (ఎస్సీ) (తెదేపా), ఒంగోలు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ- షేక్ రియాజ్, ఒంగోలు(జనసేన), జానపద కళలు%ు%సృజనాత్మకత అకాడమీ- వంపూరు గంగులయ్య, పాడేరు-ఎస్టీ (జనసేన), వీరశైవ లింగాయత, లింగబలిజ సంక్షేమ అభివృద్ధి సంఘం-స్వప్న, అనంతపురం అర్బన్ (తెదేపా). కృష్ణబలిజ /పూసల సహకార ఆర్థిక కార్పొరేషన్ లిమిటెడ్- త్రిమూర్తులు గంటా, భీమవరం (తెదేపా), జంగం సంక్షేమ, అభివృద్ధి సంఘం- వి.చంద్రశేఖర్, పీలేరు(తెదేపా), దాసరి సంక్షేమ, అభివృద్ధి సంఘం- వెంకట రత్నాజీ పోట్నూరు- శృంగవరపుకోట (తెదేపా).

# 225 చుట్టూ రాజకీయం

**విజయవాడ :** రాష్ట్రంలో రాజకీయాలు కీలక మలుపులు తిరుగుతున్నాయి. కూటమి దూకుడు మీద ఉంది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పూర్వ వైభవం దిశగా ప్రణాళికలు వేస్తోంది. మరోవైపు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతల అరెస్టుల పర్వం కొనసాగుతోంది. ముఖ్యంగా వైసీపీ హయాంలో భారీ ఎత్తున అవినీతి, కుంభకోణాలు జరిగాయని కూటమి ప్రభుత్వం చెబుతోంది. ఇంకోవైపు అవన్నీ రాజకీయ కక్షపూరిత కేసులని వైసీపీ చెప్పుకొస్తోంది. అయితే లోలోపల మాత్రం ఎవరికీ వారే పట్టుబిగించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. 2029 ఎన్నికలను టార్గెట్ చేసుకున్నారు. ఎట్టి పరిస్థితుల్లో జగన్మోహన్ రెడ్డికి అవకాశం ఇవ్వకూడదని చంద్రబాబుతో పాటు పవన్ కళ్యాణ్ బలంగా నిర్ణయం తీసుకున్నారు. అయితే ఇచ్చిన హామీలు అమలు చేయడం లేదని చెబుతూ ప్రజల్లోకి వెళ్లేందుకు జగన్ నిర్ణయించుకున్నారు. దీంతో ఏపీలో రాజకీయం రోజుకో మలుపు తిరుగుతోంది. ఎత్తుకు పైఎత్తులు కొనసాగుతున్నాయి.అయితే వచ్చే ఎన్నికల నాటికి ఏపీవ్యాప్తంగా నియోజకవర్గాల సంఖ్య పెరుగుతుందని అంచనాలు ఉన్నాయి. ప్రస్తుతం ఏపీలో 175 అసెంబ్లీ నియోజకవర్గాలు ఉన్నాయి. నియోజకవర్గాల పెంపు విషయాన్ని ప్రస్తావించారు. ఏపీలో మరో 50 అసెంబ్లీ నియోజకవర్గాలు పెరుగుతాయని అంచనా వేశారు. తద్వారా అసెంబ్లీ నియోజకవర్గాల సంఖ్య 225 కు చేరుకొనుంది. అయితే నియోజకవర్గాల పెంపును దృష్టిలో పెట్టుకొని ప్రధాన రాజకీయ పార్టీలు సరికొత్త వ్యూహంతో ముందుకు వెళుతున్నాయి. ఈ విషయంలో ఎవరి అంచనాలు వారికి ఉన్నా యి. అయితే నియోజకవర్గాల విభజనతో పాటు పెంపునకు సంబంధించి అధికార కూటమి మాట చెల్లుబాటు అయ్యే అవకాశం ఉంది. వారికి అనుకూలంగా నియోజకవర్గాల పునర్విభజన ఉండే అవకాశం ఉంటుంది. చివరిసారిగా 2009లో నియోజకవర్గాల పునర్విభజన సమయంలో అప్పటి కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా జరిగింది. ఇప్పుడు కూడా టిడిపి కూటమికి లాభం చేకూరే అవకాశం ఉంది.ప్రస్తుతం తెలుగుదేశం పార్టీ బలమైన స్థితిలో ఉంది. 135 అసెంబ్లీ సీట్లలో ఆ పార్టీ విజయం సాధించింది. అయితే ఇంకా భవిష్యత్తు వ్యూహరచన లో భాగంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలను భారీగా ఆకర్షించగలిగింది.

## ఏపీలో సెమీ కండక్టర్ల తయారీ ప్రాజెక్టు ఏర్పాటు..

-మొదటిపేజీ తరువాయి

సెమీ కండక్టర్ ఎకో సిస్టమ్ గణనీయంగా ఊపందుకుంటున్న వేళ తాజా నిర్ణయం మరింత ప్రయోజనకరంగా మారనుంది. ఇప్పటికే దేశంలో ఆరు సెమీ కండక్టర్ ప్రాజెక్టులు వివిధ దశల్లో ఉండగా.. తాజాగా కేంద్ర క్యాబినెట్ ఆమోదించిన ఈ నాలుగు కొత్త ప్రాజెక్టులతో వీటి సంఖ్య మొత్తంగా 10కి చేరింది. 2034 నాటికి నైపుణ్యం కలిగిన వారికి మరింతగా ఉపాధి అవకాశాలు సృష్టించడంలో ఇవి కీలకంగా పనిచేయనున్నాయి. ఎలక్ట్రానిక్ తయారీ ఎకోసిస్టమ్‌కు ఉత్ప్రేరకంగా పనిచేయడం ద్వారా ఇవి పరోక్షంగానూ అనేక ఉద్యోగాల కల్పనకు ఉపయోగపడనున్నాయి. సెమీకండక్టర్లకు పెరుగుతున్న డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకుని కొత్తగా ఆమోదించిన ఈ నాలుగు కొత్త సెమీకండక్టర్ ప్రాజెక్టులు దేశంలో సాంకేతిక పరిజ్ఞానంలో స్వావలంబన సాధించడంలో, ఆత్మనిర్భర్ భారత్‌ను సాకారం చేయడంలో కీలక పాత్ర పోషిస్తాయని కేంద్రం పేర్కొంది.

**మంత్రి నారా లోకేశ్ హర్షం.. మోదీకి థాంక్స్!**

ఏపీకి సెమీ కండక్టర్ల ప్రాజెక్టు కేటాయిస్తూ కేంద్ర క్యాబినెట్ తీసుకున్న నిర్ణయంపై మంత్రి నారా లోకేశ్ హర్షం వ్యక్తం చేశారు. డబుల్ ఇంజిన్ సర్కార్ నేతృత్వంలో సెమీ కండక్టర్ తయారీ ఏపీకి వస్తోందన్నారు. రాష్ట్రానికి సెమీకండక్టర్ తయారీ ప్రాజెక్టును మంజూరు చేసినందుకు ప్రధాని నరేంద్ర మోదీకి కృతజ్ఞతలు చెబుతూ 'ఎక్స్'లో పోస్టు పెట్టారు. అడ్వాన్స్‌డ్ సిస్టమ్ ఇన్ ప్యాకేజీ టెక్నాలజీస్ (%ూూాఞూ%) దక్షిణ కొరియాకు చెందిన %ూ్రూాజు% కో. లిమిటెడ్‌తో 96 మిలియన్ యూనిట్ల వార్షిక సామర్థ్యంతో ఒప్పందం కుదుర్చుకుంటుందని తెలిపారు. సెమీకండక్టర్లను మొబైల్ ఫోన్లు, సెట్ టాప్ బాక్సులు, ఆటోమొబైల్స్, ఇతర ఎలక్ట్రానిక్ అప్లికేషన్స్‌లో ఉపయోగిస్తారని.. తద్వారా ఆత్మనిర్భర భారత్‌కు ఈ ప్రాజెక్టు ఎంతో దోహదపడుతుందని లోకేశ్ పేర్కొన్నారు.

## ఏపీ సచివాలయంలో ప్లాస్టిక్ నిషేధం

**అమరావతి :** వచ్చే ఏడాది జూన్ 5 నాటికి ప్లాస్టిక్ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దాలని లక్ష్యంలో భాగంగా ఈనెల 15వ తేదీన నుండి ఎపి సచివాలయంలో ' సే నో సింగిల్ యూజ్ ప్లాస్టిక్' నినాదంతో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధం దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. విచ్చలవిడి ప్లాస్టిక్ వినియోగం వల్ల పర్యావరణానికి మరీ ముఖ్యంగా మానవాళికి కలుగుతున్న నష్టం వర్ణణాతీతం.ఈనేపథ్యంలో ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాల్సిన ఆవశ్యకతపై ప్రజల్లో చైతన్యం తీసుకు వచ్చేందుకు ప్రభుత్వం ఇప్పటికే పలు చర్యలు చేపట్టడం జరిగింది. దానిలో భాగంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలకు అనుగుణంగా రాష్ట్ర పరిపాలనా కేంద్రమైన రాష్ట్ర సచివాలయం నుండే ముందుగా సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధం ద్వారా రాష్ట్రానికే ఆదర్శంగా నిలిచేందుకు శ్రీకారం చుట్టనున్నారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధంపై మంగళవారం రాష్ట్ర సచివాలయంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ వివిధ శాఖల కార్యదర్శులతో సమావేశమై చర్చిస్తున్నారు.ఆగష్టు 15 నుండి ఎపి సచివాలయంలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నిషేధించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై ఆయన కార్యదర్శులతో సమీక్షిస్తున్నారు.ముఖ్యంగా పర్యావరణానికి హాని కలిగిస్తున్న ఒకసారి వాడి పడేసే వివిధ క్యారీ బ్యాగులు,ప్లాస్టిక్ మంచినీటి సీసాలు,గ్లాసులు, ప్లేట్లు,కప్పులు, స్పూన్లు, ఫోర్కులు,ఫినాయిల్ సీసాలు, డబ్బాలు తదితర వస్తువులను పూర్తిగా నిషేధించే ఇందుకు తీసుకోవాల్సిన అంశాలపై సిఎస్ విజయానంద్ చర్చిస్తున్నారు. ఈసమావేశంలో ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎస్ ఎస్ రావత్,ఎంఏయుడి ముఖ్య కార్యదర్శి సురేశ్ కుమార్, పిసిబి చైర్మన్ కష్ణయ్య, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఎండి అనిల్ కుమార్ రెడ్డి తదితర అధికారులు పాల్గొన్నారు. అలాగే ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు ఆర్పి సిసోడియా,కష్ణబాబు,సిసిఎల్ఏ జయలక్ష్మి,జిఏడి ముఖ్య కార్యదర్శి ఎంకె మీనా, సిఆర్డిడిఏ కమీషనర్ కె.కన్నబాబు,ముఖ్య కార్యదర్శి సునీత,కార్యదర్శులు తదితరులు వర్చువల్ గా పాల్గొన్నారు.

## ఎక్కడా ఇబ్బందులు లేకుండా చూడాలి

-మొదటిపేజీ తరువాయి

స్పష్టం చేశారు. ప్రయాణికులతో మర్యాదపూర్వకంగా నడుచుకోవాలని... ఎక్కడా ఎలాంటి ఫిర్యాదులు రాకుండా చూసుకోవాలని సూచించారు. మహిళల ఉచిత బస్సు ప్రయాణం అమలుకు సంబంధించి ప్రయాణికుల నుంచి ఎప్పటికప్పుడు ఫీడ్ బ్యాక్ తీసుకుని, దానికి అనుగుణంగా పథకాన్ని మరింత మెరుగ్గా అమలు పరచాలని సీఎం నిర్దేశించారు. సర్వీస్ ఔట్ సోర్సింగ్ ఏజెన్సీ ద్వారా సేవలు అందించేలా చూడాలన్నారు. 'ఈపోస్ మిషన్లకు జీపీఎస్ తప్పనిసరిగా ఎనేబుల్ చేసి ట్రాక్ చేయడం ద్వారా ప్రయాణికులకు సమాచారాన్ని అందించాలి. ఆర్టీజీఎస్‌తో అనుసంధానమై పనిచేయాలి. సమస్యలు ఎక్కడైనా ఉత్పన్నమైతే వాటిని వెంటనే పరిష్కరించేలా వ్యవస్థ సిద్ధంగా ఉండాలి. బస్ స్టేషన్లు అత్యంత పరిశుభ్రంగా ఉండాలి. ఎప్పటికప్పుడు చెత్త తొలిగించాలి. టాయిలెట్లను ప్రతి 2 గంటలకు ఒకసారి శుభ్రపరచాలి. దీనిపై ఎప్పటికప్పుడు అధికారుల పర్యవేక్షణ ఉండాలి. ప్రయాణికులు ఎక్కడా అసౌకర్యానికి గురి కాకూడదు. అన్ని బస్ స్టేషన్లలో తాగునీటి కోసం ఆర్వో ప్లాంట్లు ఏర్పాటు చేయాలి. రూ.30 కోట్లతో చేపట్టిన బస్ స్టేషన్ల మరమ్మతులు, పెయింటింగ్ పనులు ఈ ఏడాది డిసెంబర్ నాటికి పూర్తి కావాలి. అవసరమైన చోట్ల కొత్తగా ఫ్యాన్లు, చైర్లు ఏర్పాటు చేయాలి. ప్యాసింజర్లకు సహకరించేలా 24 గంటలు ఆర్టీసీ సిబ్బంది బస్ స్టేషన్‌లో అందుబాటులో ఉండాలి. రద్దీకి అనుగుణంగా బస్సు సర్వీసులు అదనంగా నడపాల్సి వస్తుండటంతో బస్సులు ఎక్కడా బ్రేక్ డౌన్ కాకుండా చర్యలు తీసుకున్నామని అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. పల్లెవెలుగు, అల్ట్రా పల్లెవెలుగు, సిటీ ఆర్డనరీ, ఎక్స్‌ప్రెస్, మెట్రో ఎక్స్‌ప్రెస్ బస్సులలో మహిళలు రాష్ట్రమంతా ప్రయాణించవచ్చని వివరించారు. వీరికి జీరో ఫేర్ టిక్కెట్ కోసం ఈపోస్ మిషన్లలో సాఫ్ట్‌వేర్ ఆగస్ట్ 14కల్లా అప్డేట్ చేస్తున్నామన్నారు. ఇందుకు సంబంధించి సిబ్బందికి శిక్షణ కూడా పూర్తయ్యిందని వెల్లడించారు. స్త్రీశక్తి పథకాన్ని ముఖ్యమంత్రి ఈనెల 15న మధ్యాహ్నం విజయవాడలోని పండిట్ నెహ్రూ బస్ స్టేషన్‌లో ప్రారంభిస్తారు. మరోవైపు సమీక్షలో ముఖ్యమంత్రి రాష్ట్రంలోని ఆటో డ్రైవర్లకు అందించే సాయంపైనా అధికారులతో చర్చించారు. ఆటో డ్రైవర్లకు ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న పథకాలతో కలిపి... కొత్త పథకం రూపొందించేందుకు సమగ్రంగా అధ్యయనం చేయాలని సీఎం సూచించారు. కార్యక్రమంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్, ఆర్టీసీ ఎండీ ద్వారకా తిరుమలరావు, రవాణా శాఖ కార్యదర్శి కాంతిలాల్ దండే తదితరులు పాల్గొన్నారు.

## కానుకలతో పవన్ కళ్యాణ్

**పిఠాపురం :** రాజకీయాల్లో ట్రెండ్ మారింది. ఇన్నాళ్ల మాదిరిగా ఏడాదికి ఒకసారి నియోజకవర్గానికి వెళ్తామంటే ఓటర్లు నుంచి నిరసనలు తప్పదు. ఫలితంగా అధికార ప్రభుత్వానికి ఇబ్బందులు తప్పవు. దీన్ని గమనించిన ప్రధాన పార్టీలు బీజేపీ, కాంగ్రెస్, టీడీపీ పార్టీల నేతలు రూటు మార్చారు. నిత్యం ప్రజలతో ఎమ్మెల్యేలు, ఎంపీలు ఉండాలని పదే పదే అగ్రనేతలు చెబుతున్నారు. ఈ ట్రెండ్‌ని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ బాగానే ఫాలో అవుతున్నారు. ఒకవేళ బిజీ వల్ల నియోజకవర్గానికి వెళ్లకపోయినా నిత్యం అక్కడి ప్రజలతో టచ్‌లో ఉంటున్నారు. సమయం, సందర్భం బట్టి రకరకాల కానుకలను ప్రజలకు అందజేస్తున్నారు. శనివారం రాఖీ పండగ సందర్భంగా పిఠాపురం నియోజకవర్గంలో 1500 మంది వితంతు మహిళలకు చీరలు పంపారు. వాటిని నియోజకవర్గంలో నేతలు మహిళలకు అందజేశారు. వాటిని అందుకున్న మహిళలు ఆనందంతో ఉబ్బితబ్బిబ్బవుతున్నారు. రక్షాబంధన్ రోజు ఊహించని కానుక డిప్యూటీ సీఎం నుంచి రావడంతో మహిళలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. అన్నట్లు మొన్న అల్లూరు జిల్లా టూర్‌కి వెళ్లారు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్. ఆ గిరిజన గ్రామానికి తన తోటలో పడిన మామిడిపండ్లను పంపి అక్కడి ప్రజలకు అందజేశారు. దీంతో ఆ గ్రామ ప్రజలు పవన్‌కు ప్రత్యేకంగా కృతజ్ఞత తెలిపారు. ఓ వైపు సినిమాలు, మరోవైపు అధికారులు, ఇంకోవైపు నేతల వరుస సమావేశాలతో నిత్యం బిజీగా ఉంటున్నారు పవన్ కల్యాణ్. దీంతో నియోజకవర్గానికి ఆయన దూరమయ్యారనే వాదన లేకపోలేదు. ఇప్పుడు ఆ గ్యాప్‌ని ఫుల్ చేసుకునే పనిలో పడినట్టు కనిపిస్తోంది. ఈ క్రమంలో రాఖీ పండగ నేపథ్యంలో నియోజకవర్గంలో 1500 మందికి చీరలు పంపారని అంటున్నారు. రేపటి రోజున డిప్యూటీ సీఎం ప్రజలకు ఇవ్వబోయే గిఫ్ట్ ఏంటంటూ చర్చించుకోవడం మొదలైంది. ఒకవిధంగా చెప్పాలంటే ఆ తరహా పద్ధతి ఇప్పటివరకు ఏ రాజకీయ నేతలు పాటించిన సందర్భాలు లేవు. కానీ పవన్ అలా కాదని అంటున్నారు. జరుగుతున్న పరిణామాలు గమనించిన రాజకీయ విశ్లేషకులు పవన్ కొత్త ట్రెండ్ సెట్ చేస్తున్నారని అంటున్నారు. రాబోయే రోజుల్లో పవన్ నుంచి ప్రత్యేక కానుక ఏ ప్రాంతానికి వెళ్తుందో చూడాలి.

# పసలపూడి బౌపాస్ లో ఎన్టీఆర్ కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరించిన సినీనటులు నారా రోహిత్, రాష్ట్ర మంత్రి సుభాష్

**– సంక్షేమ పథకాలకు ఆద్యుడు నందమూరి తారకరామారావు-సినీ నటుడు నారా రోహిత్, మంత్రి సుభాష్**

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ ఆగస్టు 12:** తెలుగు ప్రజల గుండెచప్పుడు, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు కాంస్య విగ్రహాన్ని ప్రముఖ సినీ నటులు, యువ నాయకులు నారా రోహిత్, రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ లు మంగళవారం ఆవిష్కరించారు. పసలపూడి, రామచంద్రపురం బైపాస్ రోడ్డు సెంటర్లో దుర్గమ్మగుడి వద్ద తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్ వాసంశెట్టి సత్యం ఆధ్వర్యంలో సుమారు తొమ్మిది లక్షలు వెచ్చించి ఏర్పాటు చేసిన కాంస్య విగ్రహఆవిష్కరణ అనంతరం నారా రోహిత్ పార్టీ నాయకుల నుద్దేశించి మాట్లాడుతూ తెలుగు ప్రజల కీర్తిని ప్రపంచ నలు దిశలా వ్యాపింపజేసిన నందమూరి తారక రామారావు కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరించడం నా అదృష్టంగా భావిస్తున్నానన్నారు. పరిపాలనలో ఎన్నో సంస్కరణలు తీసుకొచ్చిన మహానుభావుడు ఎన్టీఆర్ అని కొనియాడారు. ఎన్టీఆర్ స్ఫూర్తితోనే రాష్ట్రంలో కూటమి పాలన సాగుతుందని అన్నారు. ఎన్టీఆర్ ఆశయాలను అమలు చేస్తూ సీఎం చంద్రబాబు నాయుడు మంచి పరిపాలన అందిస్తున్నారన్నారు. రామచంద్రపురంలో ఎన్టీఆర్ విగ్రహం



ఏర్పాటు చేయడం అభినందనీయమని ప్రశంసించారు. రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీను స్థాపించిన తొమ్మిది నెలల్లోనే అధికారంలోకి తెచ్చి రికార్డు సృష్టించిన మహానేతగా అభివర్ణించారు. తెలుగు ప్రజల ఆరాధ్య నటుడిగా, అన్ని రకాల పాత్రలు పోషించిన మహానటుడుగా కీర్తింపబడ్డారన్నారు. కిలో రెండు రూపాయలు పథకం, పేదలకు పింఛన్ వంటి పథకాలను ప్రవేశ పెట్టి రాష్ట్ర పాలనలో అనేక సంస్కరణలు ప్రవేశ పెట్టి తెలుగు జాతి ఖ్యాతిని చాటి చెప్పిన మహనీయుడు నందమూరి తారక రామారావు అని, ఆయన చేసిన సేవలు చిరకాలం నిలిచిపోతాయన్నారు. ఈ కార్యక్రమాల్లో పాల్గొన్న మండపేట



ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు , తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం, ఏఎంసీ చైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్, గంధం పల్లంరాజు, కూటమి పార్టీ నాయకులు, మహిళా నాయకులు, అభిమానులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి వచ్చారు. అనంతరం నారా రోహిత్ ను, మంత్రి సుభాష్ ను, శిల్పి వడయార్ ను కూటమి నాయకులు సత్యం ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు.

## రాజమండ్రి ప్రభుత్వం ఆసుపత్రిలో 11 కోట్ల రూపాయలతో పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించిన రాష్ట్ర వైద్య,ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్, ఎమ్మెల్సీ సోము వీర్రాజు, ఎమ్మెల్యే లు నల్లమిల్లి, ఆదిరెడ్డి, బత్తుల,రూడా చైర్మన్ బొడ్డు

**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ ఆగస్టు 12:** తూర్పుగోదావరి జిల్లా రాజమండ్రి ప్రభుత్వాసుపత్రిలో నాణ్యమైన వైద్య సేవలు అందుతున్నామని తల్లి పిల్లలు విభాగంలో 150 పడకల ను ప్రారంభించామని 25 పడకల తో తల్లులు విభాగం ప్రత్యేకంగా ఏర్పాటు చేసామని కూటమి ప్రభుత్వం వచ్చాక అవుట్ పేసెంట్స్ సంఖ్య బాగా పెరిగిందని ఆస్పత్రిల్లో ఆధునిక వైద్య పరికరాలు అందుబాటులోకి తెస్తున్నారని ఆరోగ్యశ్రీ ఆపేయడం వల్ల ప్రజలు ప్రభుత్వాస్పత్రికి ప్రజలు వెళుతున్నారని విష ప్రచారం ప్రతిపక్షం చేస్తుందని గత ప్రభుత్వం ఆరోగ్య శ్రీ లో పెట్టిన బకాయిలు ఆస్పత్రులకు చెల్లించి, ప్రభుత్వ ఆస్పత్రులు అభివృద్ధి చేపట్టామని మెరుగైన వైద్యం అందుతుందనే ప్రజలు ప్రభుత్వ ఆస్పత్రికి వచ్చే సంఖ్య పెరిగిందని సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్, ప్రధాని మోడీ ల సమన్వయంతో రాష్ట్ర అభివృద్ధి వేగంగా సాగుతుందని వైసిపి



నాయకులు ఫ్రైజర్లు తో వ్యాపారం చేశారు. మెడికల్ కాలేజీలు ప్రారంభించినట్టు గత ప్రభుత్వం హడావిడి చేసింది .75 కోట్లు గత ఐదేళ్లలో ఖర్చు చేస్తే గత ఏడాది గా 65 కోట్లు రాజమండ్రి మెడికల్ కాలేజీకి ఖర్చు చేశామని 352 కోట్లు మూడు మెడికల్ కాలేజీల నిర్మాణాలు పూర్తి చేసేందుకు ఈరోజే కేటాయించామని మౌలిక సదుపాయాలు కల్పన కే ప్రాధాన్యం ఇస్తున్నామని ఆరోగ్యశ్రీ కార్డుల్లో ఉన్న సాంకేతిక



ఇబ్బందులు తొలగించడం జరిగింది. 25లక్షల వరకు నాణ్యమైన వైద్యం ఆరోగ్య శ్రీ లో అందించే చర్యలు తీసుకుంటాం. డాక్టర్లు, సిబ్బంది ఎక్కడైనా తప్పులు చేస్తే సహించేది లేదు నందిగామ, అనకాపల్లిల్లో డాక్టర్స్, సిబ్బందిని సస్పెండ్ చేశాం క్యాన్సర్ కేసులు అన్వేషణకు, వైద్యానికి ప్రత్యేక చర్యలు చేపట్టామని చెప్పారు.


## పులివెందుల జడ్పీటీసీ ఉప ఎన్నికల్లో అధికార దుర్వినియోగం:

**తక్షణమే ఎన్నికలు రద్దు చేయాలి – మాజీ ఎమ్మెల్యే సత్తి**



**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ ఆగస్టు 12:** పులివెందుల జడ్పీటీసీ ఉప ఎన్నికను తక్షణమే రద్దు చేయాలి.పులివెందుల జడ్పీటీసీ ఉప ఎన్నికల్లో టీడీపీ ప్రజాస్వామ్యాన్ని ముంచేసింది.నియంతృత్వ పాలన కంటే ఘోరమైన అరాచకంటీడీపీ, వారి రౌడీ గుంపులు రిగ్గింగ్ చేశారు. గెలవలేమని తెలిసి తప్పుడు పద్ధతులకు పాల్పడింది టీడీపీ. వైసీపీ ఏజెంట్లను పోలింగ్ కేంద్రాల్లోకి అనుమతించలేదు. మంత్రి రాంప్రసాద్ రెడ్డి బూత్‌లలోకి వెళ్లి చట్ట విరుద్ధంగా జోక్యం చేసుకున్నారు. వైసీపీ నాయకులు, కార్యకర్తలను హౌస్ అరెస్ట్ చేశారు.రెడ్‌బుక్ రాజ్యాంగం అమలుతో ప్రజలు ఓటు వేయడానికి పోలీసులను వేడుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది.వైసీపీ వాళ్లను కాల్చి పారేస్తాము అని పోలీసులే బహిరంగంగా బెదిరించారు. ఎన్నికలను తక్షణమే రద్దు చేసి నిష్పక్షపాత వాతావరణంలో మళ్లీ నిర్వహించాలి. పులివెందుల జడ్పీటీసీ ఉప ఎన్నికల్లో ప్రజాస్వామ్యానికి మచ్చతెచ్చేలా టీడీపీ పన్నిన పన్నాగాలను అనపర్తి వైయస్ఆర్‌సీపీ సమన్వయకర్త, మాజీ శాసనసభ్యులు డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి తీవ్రంగా ఖండించారు. పులివెందులలో గెలవలేమని ముందుగానే గ్రహించిన టీడీపీ, తప్పుడు విధానాల విత్తనం వేసి రిగ్గింగ్ యంత్రాన్ని నడిపింది. పోలింగ్ కేంద్రాలలో వైసీపీ ఏజెంట్లకు ప్రవేశం నిరాకరించగా, మంత్రి రాంప్రసాద్ రెడ్డి మాత్రం బహిరంగంగా పోలింగ్ కేంద్రంలోకి వెళ్లారు. మేము ఓటు వేయాలి అని ప్రజలు పోలీసుల ముందు మానవత్వం కోసం వేడుకునే పరిస్థితి ఏర్పడింది. ఈ దుస్థితి ప్రభుత్వ 'రెడ్ బుక్ రాజ్యం'ను బహిర్గతం చేసింది. వైసీపీ నాయకులను ఇళ్లకే పరిమితం చేసి హౌస్ అరెస్ట్ చేయగా, ఇతర ప్రాంతాల వ్యక్తులను అనుమతించబోమని చెప్పి, జమ్మలమడుగు మరియు ఇతర ప్రాంతాల నుంచి టీడీపీ గుంపులను రప్పించి రిగ్గింగ్‌కు పాల్పడ్డారు. ప్రజాస్వామ్య బద్ధంగా జరగని ఈ ఎన్నికను వెంటనే రద్దు చేయాలని మేము గట్టిగా డిమాండ్ చేస్తున్నాము. ఒక్క జడ్పీటీసీ కోసం ఇంతటి అరాచకాలకు పాల్పడిన టీడీపీకి, తమ ప్రభుత్వ పనితీరుపై నమ్మకం లేదని ఇది స్పష్టంగా నిరూపిస్తోందని తక్షణం ఎన్నికను రద్దు చేసి, నిష్పక్షపాత వాతావరణంలో మళ్లీ నిర్వహించాలని మాజీ శాసనసభ్యులు డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి డిమాండ్ చేశారు.

## నల్లమిల్లి వారి రిసెప్షన్ కి హాజరైన ఎమ్మెల్యే నల్లమిల్లి



**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ ఆగస్టు 12:** తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజకవర్గం బిక్కవోలు మండలం బలభద్రపురం గ్రామం లో MSR ఫంక్షన్ హాల్ లో కోనసీమ జిల్లా రామచంద్రపురం ఛాంబర్ ఆఫ్ కామర్స్ గౌరవ అధ్యక్షులు నల్లమిల్లి జనార్దన్ రెడ్డి (చంటి) కుమార్తె వివాహ వేడుకకు హాజరై వధువు రమ్య ,వరుడు ప్రశాంత్ రెడ్డి లను ఆశీర్వదించిన వారిలో అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, కూటమి నాయకులు ఉన్నారు.

## హర్ ఘర్ తీరంగా ర్యాలీ లో పాల్గొన్న మంత్రిసత్య కుమార్, ఎమ్మెల్యే నల్లమిల్లి, ఎమ్మెల్సీ సోము




**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ ఆగస్టు 12:** రంగంపేట మండలం వడిశలేరులో హర్ ఘర్ తీరంగా ర్యాలీ లో పాల్గొన్న వారిలో అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్, ఎమ్మెల్సీ సోము వీర్రాజు, తూర్పుగోదావరి జిల్లా బిజెపి అధ్యక్షులు పిక్కి నాగేంద్ర, కూటమి నాయకులు,పెద్ద ఎత్తున తీరంగా ర్యాలీ లో మహిళలు, గ్రామస్థులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## టీటీడీకి రూ.1.10 కోట్లు విరాళం



**అంకుశం న్యూస్ తిరుమల ఆగస్టు 12:** హైదరాబాద్ కు చెందిన కాప్టన్ సర్వీసెస్ సంస్థ అధినేత శ్రీ కొడాలి శ్రీకాంత్ మంగళవారం ఉదయం టీటీడీ శ్రీ వేంకటేశ్వర అన్న ప్రసాదం ట్రస్టుకు రూ.కోటి, శ్రీ వేంకటేశ్వర గో సంరక్షణ ట్రస్టుకు రూ.10 లక్షలు విరాళంగా అందించారు. ఈ మేరకు శ్రీవారి ఆలయంలోని రంగనాయకుల మండపంలో టీటీడీ అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరికి విరాళం చెక్కులను అందజేశారు.

## ఆగస్టు 15 నుంచి కొత్త పాస్ బుక్స్ పంపిణీ!



రాజముద్రతో కూడిన కొత్త పట్టాదారు పుస్తకాలను ప్రభుత్వం సిద్ధం చేసింది. ఆగస్టు 15-31 వరకు తొలి విడతగా కొత్త పాస్బుక్కు కొంతమంది రైతులకు అందిస్తారని తెలుస్తోంది. గత ప్రభుత్వం పాస్బుక్స్లో అప్పటి సీఎం జగన్ ఫొటో ముద్రించిన విషయం తెలిసిందే. వాటిని మార్చి రాజముద్రతో కొత్త పట్టాదారు పుస్తకాలను రూపొందించింది. విడతల వారీగా 20 లక్షల మందికిపైగా రైతులకు ఈ కొత్త పాస్బుక్స్ అందించనుంది.

## జగనన్న కాలనీలో మంత్రి సవిత అనుచరులు దౌర్జన్యాలు..

**– ఇల్లు లేని నిరుపేదలకు జగనన్న ఇల్లు నిర్మిస్తే, వాటిని మంత్రి సవిత అనుచరులు కబ్జా..**



**అంకుశం న్యూస్ పెనుగొండ ఆగస్టు 12:** శ్రీ సత్య సాయి జిల్లా పెనుగొండ నియోజకవర్గంలో.. మంత్రి సవిత ఆదేశాలతో జగనన్న ఇండ్లు కూల్చి, అనుచరులుకు అప్పగించడంతో రోడ్డున పడ్డ దాదాపు 60 కుటుంబాలు.. రోడ్డున పడ్డారని మాజీమంత్రి ఉషాశ్రీ చరణ్ అన్నారునేడు శ్రీ సత్యసాయి జిల్లా పెనుకొండ నియోజకవర్గం పెనుకొండ మున్సిపాలిటీ నందు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఇల్లు నిరుపేదలకు ఇల్లు నిర్మిస్తే, వాటిని కూల్చి దౌర్జన్యంగా మంత్రి సవిత అనుచరులు కబ్జా చేసుకోవడంతో, కబ్జాకు గురైన బాధితులతో కలిసి పెనుకొండలోని ఆర్డీవో కి వినతిపత్రం అందజేసి, కబ్జా చేసిన దుండగుల్ని వెంటనే శిక్షించి తగిన న్యాయం చేయాలని కోరిన మాజీ మంత్రివర్యులు, శ్రీ సత్య సాయి జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు, పెనుకొండ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీమతి ఉషశ్రీ చరణ్ కోరారుపెనుకొండ మండల వైసీపీ ప్రజా ప్రతినిధులు, వైసిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

# రామ్ నగర్, నాయక్ నగర్లలో రైల్వే అండర్ పాస్ బ్రిడ్జి నిర్మించండి





**సానుకూలంగా స్పందించిన రైల్వే మంత్రి సోమన్న**

**కేంద్ర ఉక్కు శాఖ మంత్రి కుమారస్వామిని కలిసిన ఎమ్మెల్యే దగ్గుపాటి కాల్వ శ్రీనివాసులు పార్థసారథి**

**అంకుశం న్యూస్ అనంతపురం ఆగస్టు 12:** అనంతపురం నగరంలోని రామ్ నగర్, నాయక్ నగర్ లోని రైల్వే లైన్ క్రాస్ వద్ద అండర్ పాస్ బ్రిడ్జిలను నిర్మించాలని రైల్వే మంత్రి సోమన్నకు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ విజ్ఞప్తి చేశారు. ఢిల్లీలో పర్యటనలో భాగంగా రెండవ రోజు ఆయన రైల్వే మంత్రి సోమన్నను ఎంపీ అంబికా, సహచర ఎమ్మెల్యేలతో కలిసి దగ్గుపాటి కలిశారు. ఈ సందర్భంగా రామ్ నగర్, నాయక్ నగర్ లో రైల్వే లైన్ క్రాసింగ్ వద్ద ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందుల గురించి వివరించారు. రామ్ నగర్ లో ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మించినప్పటికీ.. ట్రాఫిక్ సమస్య ఎక్కువగా ఉందన్నారు. సమీప కాలనీల ప్రజలు వెళ్లాలన్నా బ్రిడ్జి చుట్టి రావాల్సి వస్తోందని.. దీని వలన అదనంగా ట్రాఫిక్ సమస్య వస్తోందన్నారు. ప్రభుత్వాసుపత్రితో పాటు రామ్ నగర్, మారుతీ నగర్, అరవింద్ నగర్, కొవ్వూరు నగర్ వంటి ప్రాంతాలకు వెళ్లి వాహనదారులు, ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. అందుకే ఇక్కడ అండర్ పాస్ బ్రిడ్జి ఏర్పాటు చేస్తే.. ట్రాఫిక్ సమస్యతో పాటు ప్రజల ఇబ్బందులు కూడా తీరుతాయన్నారు. అలాగే నాయక్ నగర్ రైల్వే లైన్ క్రాసింగ్ వద్ద ఎలాంటి బ్రిడ్జి సౌకర్యం లేదన్నారు. ఇక్కడ ప్రసన్నాయపల్లి రైల్వే స్టేషన్ సమీపంలో ఉండటం వలన.. గేటు పడిన ప్రతిసారి పెద్ద సంఖ్యలో వాహనాలు నిలిచిపోతున్నాయన్నారు. దీని వలన ప్రజలు, వాహనదారులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారన్నారు. అందుకే ఈ రెండు అండర్ పాస్ బ్రిడ్జిల నిర్మాణానికి అమోద ముద్ర వేయాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై రైల్వే మంత్రి సోమన్న సానుకూలంగా స్పందించారు. అన్ని అంశాలు రైల్వే అధికారుల ద్వారా నివేదిక తెప్పించుకుంటానని ఎమ్మెల్యే దగ్గుపాటికి హామీ ఇచ్చారు. అనంతరం కేంద్ర ఉక్కు శాఖ మంత్రి కుమారస్వామిని కూడా ఎమ్మెల్యే దగ్గుపాటి కలిశారు. తదితర ఎమ్మెల్యేలతో కలిసి జిల్లాలో పరిశ్రమల స్థాపనకు సంబంధించి చర్చించారు. బెంగళూరు, చెన్నై, హైదరాబాద్ ప్రాంతాలకు అత్యంత అనువుగా రవాణా మార్గం ఉందని... ఇక్కడ పరిశ్రమల స్థాపనకు భూములు కూడా ఎక్కువగా ఉన్నాయని వివరించారు. దీనిపై పరిశీలిస్తామని కేంద్ర మంత్రి కుమారస్వామి హామీ ఇచ్చారు.

# రైల్వే మంత్రి దృష్టికి రాప్తాడు, ధర్మవరం రైల్వే సమస్యలు

- ఢిల్లీలో రైల్వే మంత్రి సోమన్న ఇంటికి జిల్లా టీడీపీ నాయకులతో కలసి వెళ్లిన పరిటాల సునీత, శ్రీరామ్
- రైల్వే ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మించి ప్రమాదాలు నివారించాలన్న శ్రీరామ్
- తిరుపతి రైలును రామగిరి మీదుగా వచ్చేలా చూడాలని కోరిన పరిటాల సునీత
- రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబుని కలిసిన పరిటాల కుటుంబం
- ఇండియా గేట్, రాష్ట్రపతి భవన్ ను సందర్శించిన సునీత, శ్రీరామ్, సిద్దార్థ







**అంకుశం న్యూస్ అనంతపురం ఆగస్టు 12:** రాప్తాడు, ధర్మవరం నియోజకవర్గాలలోని రైల్వే సమస్యల్ని.. ఎమ్మెల్యే పరిటాల సునీత, ధర్మవరం టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ రైల్వేశాఖ సహాయ మంత్రి సోమన్నకు విజ్ఞప్తి చేశారు. ఆర్డీటీ సంస్థకు ఎఫ్.సి.ఆర్.ఏ రెన్యూవల్ కోసం సహచర ఎమ్మెల్యేలతో కలిసిన ఢిల్లీకి వెళ్లిన పరిటాల సునీత, శ్రీరామ్ లు వారితోపాటు మంగళవారం రైల్వే మంత్రి సోమన్నను కలిశారు. సోమన్న ఆహ్వానం మేరకు ఎంపీలు పార్థసారథి, లక్ష్మీనారాయణ, ఎమ్మెల్యేలు పరిటాల సునీత, కాలువ శ్రీనివాసులు, సురేంద్ర బాబు, వెంకటేశ్వర ప్రసాద్, ఎమ్. ఎస్. రాజు, ధర్మవరం టీడీపీ ఇంచార్జి పరిటాల శ్రీరామ్, పరిటాల సిద్ధార్థ ఆయన ఇంటికి వెళ్లి అల్పాహార విందులో పాల్గొన్నారు. అలాగే రాజ్యసభ సభ్యులు సానా సతీష్ తో పాటు, టిడిపి ఎంపీ హరీష్ బాలయోగిని కూడా కలిశారు. ఇండియా గేట్, రాష్ట్రపతి భవన్ ను సందర్శించారు. రైల్వే మంత్రి సోమన్న ఎంపీలు, ఎమ్మెల్యే లను సునీత కుమారులను ఎంతో ఆప్యాయంగా పలుకరించారు. ఇదే సందర్భంలో రాప్తాడు, ధర్మవరం నియోజకవర్గాల్లోని రైల్వే సమస్యలను రైల్వే మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ధర్మవరం నియోజకవర్గంలో ఉన్న రైల్వే విభాగానికి సంబంధించిన అంశాలపై వినతి పత్రం అందజేశారు. ధర్మవరం నుంచి నాగసముద్రం మధ్య డబ్లింగ్ పనులు జరుగుతున్న నేపథ్యంలో చైనేజ్ 171/600 వద్ద ఫుట్ ఓవర్ బ్రిడ్జ్ లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ ప్రాంతం చుట్టుపక్కల ఇందిరమ్మ కాలనీ, కేతిరెడ్డి కాలనీ, టిడ్కో గృహాలు, రేగాటిపల్లి గ్రామాల ప్రజలు, రైతులు, వ్యవసాయ కూలీలు రాకపోకలు సాగిస్తుంటారన్నారు. లెవల్ క్రాసింగ్ గేట్ ఏర్పాటు చేయకపోవడం వలన పెద్దవాళ్లు, స్కూల్ పిల్లలు, రోజువారి కూలీలు ప్రమాదాలకు గురవుతున్నారన్నారు. ఇటీవల కాలంలో కేతిరెడ్డి కాలనీ వద్ద రైలు పట్టాలపై కొన్ని దుర్ఘటనలు జరిగిన 5మంది చనిపోయారని.. వారి వివరాలను కూడా మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే ఇక్కడ లెవల్ క్రాసింగ్ గేట్ లేక ఫుట్ ఓవర్ బ్రిడ్జి ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందన్నారు. మరోవైపు ఎమ్మెల్యే పరిటాల సునీత కూడా రైల్వే మంత్రికి వినతి పత్రం అందజేశారు. కదిరిదేవరపల్లి రైలులో పావగడ, కళ్యాణదుర్గం నియోజకవర్గాల ప్రజలు తిరుపతికి వెళ్లాలంటే కంబదూరు, కళ్యాణదుర్గం, రాయదుర్గం, బళ్లారి, గుంతకల్లు, అనంతపురం మీదుగా ధర్మవరంకు 260 కిలోమీటర్లు దూరం చుట్టి రావాల్సి వస్తోందన్నారు. అలా కాకుండా కంబదూరు నుంచి పేరూరు, రామగిరి మీదుగా నాగసముద్రం గేట్ వరకు కొత్త రైల్వే లైన్ వేస్తే సుమారు 200 కిలోమీటర్లు పైగా దూరం తగ్గడంతో పాటు ప్రయాణికులకు సౌకర్యంగా ఉంటుందన్నారు. కావున రామగిరి మార్గంలో కొత్త రైల్వే లైన్ మంజూరు చేయాలని ఎమ్మెల్యే సునీత విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్యే సునీత, శ్రీరామ్ విజ్ఞప్తులపై మంత్రి సోమన్న సానుకూలంగా స్పందించారు. రైల్వే ఉన్నతాధికారులతో మాట్లాడి.. వీటిని పరిశీలిస్తామని హామీ ఇచ్చారు.

# స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో ఎటువంటి లోపాలు ఉండకూడదు



- స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల రోజున పరేడ్ సమర్థవంతంగా నిర్వహించండి
- సాయుధ పోలీసు బలగాల పరేడ్ సాధనను పరిశీలించిన జిల్లా ఎస్పీ జగదీష్





**అంకుశం క్రైమ్ న్యూస్ అనంతపురం ఆగస్టు 12:** అనంతపురం నగరంలో జరిగే స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో ఎటువంటి లోపాలు జరగకుండా పగడ్బందీగా నిర్వహించాలని అనంతపురం పోలీస్ పరేడ్ మైదానంలో ఆగస్టు 15 వ తేదీన నిర్వహించే స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పరేడ్ ను సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశించారు. పంద్రాగస్టు రోజున నిర్వహించే పరేడ్ కోసం పోలీసు సాయుధ బలగాలు స్థానిక పోలీస్ పరేడ్ మైదానంలో సాధన చేస్తున్నాయి. జిల్లా ఎస్పీ సాయుధ బలగాల పరేడ్ సాధనను మంగళవారం తనిఖీ చేశారు. ముందుగా సాయుధ బలగాల నుండీ గౌరవ వందనం స్వీకరించారు. ఆతర్వాత పరేడ్ పరిశీలన వాహనంపై వెళ్లి సాయుధ బలగాలను నిశితంగా పరిశీలించారు. పంద్రాగస్టు రోజున సమర్థవంతంగా పరేడ్ నిర్వహించేందుకు అవసరమైన మెళకువలు, సూచనలు చేశారు. ఏ.ఆర్ సాయుధ పోలీసు బలగాలతో పాటు డాగ్ స్క్వాడ్ మరియు ఎన్ సి సి విద్యార్థులు సాధన చేశారు. జాతీయ సమైక్యత, దేశభక్తి భావం వెల్లువిరిసేలా, నలుదిశలా వ్యాపించేలా పరేడ్ నిర్వహించాలని జిల్లా ఎస్పీ గారు పిలుపునిచ్చారు. జిల్లా ఎస్పీతో పాటు ఏ.ఆర్ అదనపు ఎస్పీ ఇలియాస్ బాషా, ఏ.ఆర్ డీఎస్పీ నీలకంఠేశ్వరరెడ్డి, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు, ఆర్ ఎస్ ఐ లు, తదితరులు పాల్గొన్నారు.

# హాస్టల్ విద్యార్థులకు టవల్, బ్లాంకెట్, కార్పెట్

- ఈ ఏడాది నుంచే అమలు చేస్తాం
- నిర్వహణ, నూతన హాస్టళ్ల నిర్మాణాలకు రూ. 300 కోట్లు విడుదల
- సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి




**(అంకుశం, అమరావతి, ఆగస్టు 12):** సాంఘిక సంక్షేమ శాఖ హాస్టళ్లలో ఉంటున్న విద్యార్థులకు ఈ ఏడాది నుంచి టవల్, బ్లాంకెట్, కార్పెట్ ఇవ్వనున్నట్లు ఆ శాఖ మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి వెల్లడించారు. సాంఘిక శాఖలో వినూత్న మార్పులు తీసుకువస్తున్నామని, హాస్టల్స్ లో తమ పిల్లలను చేర్పించే విద్యార్థుల తల్లితండ్రుల్లో భరోసా కల్పించేలా చర్యలు తీసుకుంటున్నామని సాంఘిక సంక్షేమ, వికలాంగులు మరియు సీనియర్ సిటిజన్ సంక్షేమం, సచివాలయం, గ్రామ వాలంటీర్ల వ్యవహారాల శాఖామాత్యులు డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి అన్నారు. విజయవాడలోని తుమ్మలపల్లి వారి క్షేత్రయ్య కళాక్షేత్రంలో సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో రీజనల్ కాన్ఫరెన్స్ ను మంగళవారం నిర్వహించారు. ముఖ్యఅతిధిగా పాల్గొన్న మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి మాట్లాడుతూ వసతి గహాల మరమత్తుల నిమిత్తం రూ. 143 కోట్లు, నూతనంగా నిర్మించే హాస్టల్ భవనాలకు రూ. 100 కోట్లకు పైగా, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ నుంచి దాదాపు రూ. 50 కోట్లు విడుదల చేయడం జరిందన్నారు. మొత్తంగా దాదాపు రూ. 300 కోట్లు హాస్టల్స్ కు కేటాయించామని తెలిపారు. విద్యార్థుల విద్య, ఆరోగ్యంపై శ్రద్ధ వహించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. అలాగే వసతుల మెరుగుపై దష్టి సారించామని, విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో అహ్లాదకరంగా ఉంటూ చదువు పై దృష్టి నిలిపేలా చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో రాష్ట్రంలో నూతనంగా హస్టల్ భవనాలు నిర్మాణాలు చేపడుతున్నామని మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి చెప్పారు. రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి సూచనల మేరకు సాంఘీక సంక్షేమ వసతి గహాల్లో మెనూలో నాణ్యమైన బియ్యం అందిస్తున్నాము. ఈ ఏడాది నుండి పోస్ట్ మెట్రిక్ విద్యార్థులకు కార్పెట్, టవల్స్, బెడ్ షీట్స్ కూడా అందిస్తున్నామన్నారు. ఇంటర్ లో, పదవ తరగతిలో గణనీయమైన మార్కులు సాధించిన విద్యార్థులను సన్మానించుకున్న విషయం విదితమే అని అన్నారు. మెరుగైన మార్కులతో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను సత్కరించుకోవడం వల్ల విద్యార్థుల్లో ఆరోగ్యకరమైన పోటీతత్వం అలవడటంతో పాటు ఉత్తీర్ణత శాతం పెరిగే అవకాశం ఉందన్నారు. ప్రభుత్వ లక్ష్యాలను క్షేత్రస్థాయికి చేర్చడానికి రీజనల్ వర్క్ షాపు ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. విద్యార్థులకు ఉన్నతమైన భవిష్యత్ అందిస్తామన్న నమ్మకం తల్లితండ్రుల్లో కల్పించడమై ధ్యేయంగా ముందుకు వెళుతున్నామన్నారు. హస్టల్ లో ఉంటున్న విద్యార్థుల ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని, మంచి భోజనం ఏర్పాటు చేయాలని, వసతి సౌకర్యాలు బాగుండాలని ఆదేశించారు. రీజనల్ కాన్ఫరెన్స్ ల ఏర్పాటు లో భాగంగా మొదటగా విజయవాడలో, అటుపై విశాఖపట్నం, తిరుపతి లలో కూడా రీజనల్ వర్క్ షాపు లు త్వరలో ఏర్పాటు చేయనున్నామని తెలిపారు. వర్క్ షాపులో వార్డెన్లు తెలిపిన సమస్యల పరిష్కారానికి కషి చేస్తామన్నారు. కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ శాఖ సెక్రటరీ ఎంఎం నాయక్, డైరెక్టర్ లావణ్య వేణి, పశ్చిమ గోదావరి, ఏలూరు, ఎన్ టీ ఆర్, కష్ణా, గుంటూరు, పల్నాడు, బాపట్ల, ప్రకాశం జిల్లాలకు చెందిన హస్టల్ వార్డెన్లు, అధికారులు పాల్గొన్నారు.

## పుట్టపర్తిలో పల్లె ఆధ్వర్యంలో
# నిర్వహించిన ట్రాక్టర్ ర్యాలీ


- 350 ట్రాక్టర్లతో పుట్టపర్తి గణేశ్ సర్కిల్ నుంచి కొత్త చెరువు వరకు వందలాది మంది అన్నదాతలతో అతిపెద్ద భారీ ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి,






**అంకుశం ప్రతినిధి పుట్టపర్తి, ఆగస్టు12:** అన్నదాత సుఖీభవ పథకం అమలు చేసిన సందర్భంగా కూటమి ప్రభుత్వానికి మద్దతుగా కృతజ్ఞతలు తెలుపుతూ పుట్టపర్తిలో వందలాది ట్రాక్టర్లతో రైతులు పుట్టపర్తి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి నేతృత్వంలో మంగళవారం పుట్టపర్తి గణేష్ సర్కిల్ నుంచి సుమారు వందలాది మంది రైతులతో కలసి వందల సంఖ్యలో వచ్చిన ట్రాక్టర్లను వారు ప్రారంభించారు. ఈ రైతు ర్యాలీనీ గణేష్ సర్కిల్,సాయి ఆరామం ,ఆర్టీసీ డిపో ,చిత్రావతి రోడ్డు , కర్ణాటక నాగేపల్లి, జానకంపల్లి, బుక్కపట్నం, బుక్కపట్నం చెరువు కట్టపై,కొత్త చెరువు పట్టణం నెహ్రూ సర్కిల్, మీదుగా మార్కెట్ యార్డు వరకు రైతు కృతజ్ఞత ర్యాలీ నిర్వహించారు. ఇది రైతు సంక్షేమ ప్రభుత్వమని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. రాష్ట్రంలో 46 లక్షల మందికి అన్నదాత సుఖీభవ పథకం ద్వారా తొలి విడుతలో రూ.3174 కోట్లు రైతు ఖాతాకు మంజూరు చేసామని తెలిపారు.సత్యసాయి జిల్లాలో అన్నదాత సుఖీభవ పథకం ద్వారా 2,65,040 రైతులకు రూ.180 కోట్ల 87 వేలు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం అందజేసినట్లు వెల్లడించారు.ఇలాంటి మంచి ప్రభుత్వాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబును జీవితాతం గుర్తు పెట్టుకుని కృతజ్ఞత చెప్పాలని కోరారు. మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ, సూపర్ సిక్స్ హామీలను 98 శాతం అమలు చేశామని పేర్కొన్నారు.

## కక్కలపల్లిలో ఆల్బెండజోల్
# మాత్రల పంపిణీ చేసిన వెంకట్




**అంకుశం న్యూస్ అనంతపురము, ఆగష్టు 12 :** నులిపురుగుల నివారణకు ప్రతీ ఒక్కరు సహకరించాలని ప్రముఖ విద్యావేత్త, రాయలసీమ ప్రజా సమాఖ్య అధ్యక్షులు, కక్కలపల్లి ప్రాథమిక పాఠశాల హెడ్మాష్టర్ గొర్తి వెంకటస్వామి కోరారు. నులిపురుగుల నివారణతోనే పిల్లలకు మెరుగైన ఆరోగ్యం సాధ్యమన్నారు. జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకుని పాఠశాలలో విద్యార్థులకు నులి పురుగుల నివారణ మాత్రలు వేశారు. ఈ సందర్భంగా హెడ్మాష్టర్ గొర్తి వెంకట్ మాట్లాడుతూ, పిల్లల్లో నులిపురుగులతో శారీరక, మానసిక ఎదుగుదల మందగిస్తుందన్నారు. తల్లిదండ్రులు పిల్లల శుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. గోర్లు పెరగకుండా కత్తిరించాలని, భోజనానికి ముందు శుభ్రంగా చేతులు కడుక్కోవాలని, మలమూత్ర విసర్జన అనంతరం చేతులు శుభ్రం చేసుకునే విధానం నేర్పించాలన్నారు. నిర్లక్ష్యం చేస్తే రక్తహీనత, మతిమరుపు లాంటి లక్షణాలు ఉంటాయన్నారు. తినే ఆహారాలపై మూతలు ఉంచాలని, రోడ్ల వెంట అపరిశుభ్రమైన పదార్థాలు తినకూడదని తెలిపారు. అల్బెండజోల్ మాత్రలు వేయడం వల్ల రక్తహీనతను నివారించవచ్చని తెలిపారు. అంగన్వాడీ కేంద్రాలతో పాటు ప్రభుత్వ, ఎయిడెడ్, ప్రైవేటు పాఠశాలలు, ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలల్లో మాత్రలను పంపిణీ చేశామన్నారు. 1 నుంచి 19 ఏళ్ల పిల్లలకు ఆరోగ్య పరిరక్షణ ముఖ్య ఉద్దేశమన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, పాఠశాల యాజమాన్య కమిటీ ప్రతినిధులు, ఉపాధ్యాయులు, పిల్లలు, తల్లిదండ్రులు, పాల్గొన్నారు.

# మున్సిపాలిటీ కి ఆదాయం పెంచండి

- మల్టిపుల్ షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికి ప్రతిపాదన చర్యలు.
- జిల్లా కలెక్టర్ టి ఎస్ చేతన్

**అంకుశం ప్రతినిధి పుట్టపర్తి-ఆగస్టు, 12:** శ్రీ సత్య సాయి జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లోమున్సిపాలిటీ కి ఆదాయం పెంచే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ టి ఎస్ చేతన్ అన్నారు.మంగళవారం స్థానిక కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నందు కదిరి మున్సిపల్ అధికారులతో జిల్లా స్థాయి కమిటీ సమావేశం కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ టి ఎస్ చేతన్ కదిరి పట్టణము నందు గల పాత మునిసిపల్ కార్యాలయ భవనమును మరియు హిందూపురంరోడ్డు నందు గల పాత మునిసిపల్ ఉన్నత పాఠశాల భవనము శిథిలావస్థ దశలో ఉన్నందున వాటిని పడగొట్టి మునిసిపల్ షాపింగ్ కాంప్లెక్సులు నిర్మించుటకు, హిందూపురం రోడ్డు నందు శిథిలావస్థ దశలో ఉన్న పాత మునిసిపల్ ఉన్నత పాఠశాల భవనమును పడగొట్టి మల్టి లెవల్ పార్కింగ్ నిర్మించుటకు గాను సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కదిరి మున్సిపల్ ఛైర్పర్సన్ దిల్షాదున్నిసా, మున్సిపల్ టౌన్ ప్లానింగ్ రీజనల్ డైరెక్టర్ సంజీవ్ కుమార్, కదిరి , పుట్టపర్తి మున్సిపల్ కమిషనర్ లు, పబ్లిక్ హెల్త్ ఇంజినీర్ నరసింహ మూర్తి తదితర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

